క్లుప్తంగా

నేడు టీటీడీ ఆధ్వర్యంలో మంగళ కైసిక ద్వాదశి వ్రతం

కేవీపల్లె : టీటీడీ ఆధ్వర్యంలో మనగుడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మహల్‌రాజుపల్లె పంచాయతీ రామిరెడ్డిగారిపల్లెలో శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళ కైసిక ద్వాదశి వ్రతం చేస్తున్నట్లు కడప, అన్నమయ్య జిల్లాల టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి. గోపిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. అంతరించిపోతున్న దాసుల వ్యవస్థను పటిష్ఠం చేయాలనే సంకల్పంతో ఎంపిక చేసిన దేవాలయాల్లో ఈ వ్రతం చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాపార రంగంలో యువత రాణించాలి

కలకడ : ఉపాధిని అందించే వ్యాపార రంగాలలో యువత రాణించాలని ఎంపీపీ శ్రీదేవి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం కలకడ యూనియన్ బ్యాంక్ ఎదురుగా నూతనంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన పాల ఉత్పత్తుల విక్రయకేంద్రాన్ని ప్రారంభించారు.

రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

బి.కొత్తకోట : బి.కొత్తకోట నగర పంచాయతీలో ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కమిషనర్ పీఆర్.మనోహర్ తెలిపారు. గురువారం ఆయన కాలువలు, రోడ్ల పనులను పరిశీలించారు. పనులు సత్వరమే పూర్తి చేయాలని, పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.కోటి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి నిధులు రూ.కోటితో చేపట్టిన పనుల్లో నాణ్యతపై నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు.

అంతర్ పంటలతో అధిక ఆదాయం

వాల్మీకిపురం : ప్రకృతి వ్యవసాయంలో రైతులు ప్రధాన పంటతో పాటు అంతర్ పంటలు వేయడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చని రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అయ్యావారిపల్లిలో ప్రకృతి వ్యవసాయంలో సాగు చేసిన ఏ గ్రేడ్, ఏటీయం మోడల్స్‌ను, తయారు చేసిన ఘన జీవామృతాన్ని ఆయన పరిశీలించారు. పెరటి తోటలు వేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. రసాయనాలు లేకుండా ప్రకృతి వ్యవసాయం పూర్తి స్థాయిలో చేయాలన్నారు. మేనేజర్ రామకృష్ణ రాజు, జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ యశోదమ్మ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జీర్ణోద్ధార ప్రతిష్ట మహాకుంభాభిషేకం

మదనపల్లె సిటీ : స్థానిక దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో జీర్ణోద్ధార ప్రతిష్ట, మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చరణలతో అర్చకులు ప్రారంభించారు. వేదపండితులు అమరనాథ్, లక్ష్మణరావు, బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన్‌లు 108 కలశ ఉపకలశ, ప్రధాన కలశ స్థాపన చేశారు. అంకురార్పణ హోమం నిర్వహించారు. గురు, శుక్రవారాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఈఓ రమణ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బింగి పాండు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

వాల్మీకిపురం : వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామాలయం ఎదురుగా ఉన్న భగవాన్ శ్రీ సత్యసాయి సేవా మందిరంలో గురువారం శ్రీ సత్యసాయి బాబా 98వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, నగరసంకీర్తన, సత్యసాయి సేవా సంస్థల పతాకావిష్కరణ, అభిషేకం, సత్యసాయి వ్రతం, భజన నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రైల్వే వ్యవస్థను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలి

పీలేరు : భారతీయ రైల్వే వ్యవస్థను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా ఉన్న భారతీయ రైల్వే వ్యవస్థ స్వతంత్ర బడ్జెట్‌తో నడుస్తుంటే నిలుపుదల చేయడం అన్యాయమన్నారు. నాయకులు పురుషోత్తం, శంకరయ్య, నాగరాజు, ఇబ్రాయిల్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో రిమాండ్

వాల్మీకిపురం/కలికిరి : ఎర్రచందనం కేసులో అరెస్టయి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న ఓ వ్యక్తికి తిరుపతి రెడ్ శాండిల్ కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ నాగేశ్వర రావు తెలిపారు. 2015లో క్రైమ్ నంబర్ 54లో అరెస్ట్ అయిన తిరుపతి మండలం మంగళం గ్రామం, జీవకోనకు చెందిన కావిడి శీను కోర్టుకు వెళ్లకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ క్రమంలో తిరుపతి రెడ్ శాండిల్ కోర్టు అతనికి నాన్‌బెయిలబుల్ వారెంటును ఫిబ్రవరిలో జారీ చేసింది. దీంతో గురువారం వాల్మీకిపురం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. సతీష్, అబ్దుల్లా, రవిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : రాష్ట్ర సమగ్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం మండలంలోని సీటీఎం క్రాస్–2 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో వివిధ పథకాల రూపంలో ప్రభుత్వం అందజేసిన లబ్ధి, లబ్ధిదారుల వివరాలతో కూడిన సంక్షేమ పథకాల డిజిటల్‌బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సచివాలయం నుంచి ర్యాలీగా వెళ్లి సీటీఎం క్రాస్‌లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికల్లోని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నింటినీ సీఎం జగనన్న అవినీతికి తావు లేకుండా 99శాతానికి పైగా అమలుచేశారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటికే పింఛన్, సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు బడుగు, బలహీనవర్గాలను ఓట్ల కోసం వాడుకునేవని, నేడు జగనన్న వారికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడంతో పాటు నామినేటెడ్ పదవుల్లోనూ సముచిత స్థానం కల్పించారన్నారు. 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు రుణమాఫీ పేరుతో రైతులను, పొదుపు మహిళలను తీవ్రంగా మోసం చేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, చెప్పిన ప్రతి హామీని అమలుచేసి చూపిన ఘనత సీఎందే అన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు బదిలీ చేశామన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు కలకాలం కొనసాగాలన్నా, పిల్లల భవిష్యత్తు బాగుపడాలన్నా మళ్లీ సీఎంగా జగనే కావాలన్నారు. సీటీఎం క్రాస్ పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బండపల్లి వెంకటరమణ, అక్కులప్ప, వెలుగుచంద్ర, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకా చలపతి, ఎంపీటీసీలు భారతి, అనసూయ, మురళీ, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



సీటీఎం క్రాస్ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

రామసముద్రం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కుసుమకుమారి, కన్వీనర్ నంద, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం ఎలవానెల్లూరు పంచాయతీలో సర్పంచ్ ఉదయ్‌శంకర్‌రెడ్డి అధ్యక్షతన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. నాయకులు దొడ్డిపల్లి ఆనంద, గెవన్న, మస్తాన్, ప్రకాష్, కృష్ణప్ప, ఈశ్వర, కేశవ, ఈఓపీఆర్డీ సుధాకర్, డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత జగనన్న

గుర్రంకొండ : రాష్ట్రంలో సంక్షేమ పథకాల ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్రీన్ ముక్తియార్ అన్నారు. గురువారం మండలంలోని రామాపురం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు విడుదల చేశారో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించారు. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎల్వీరమణ, అప్పల్ల, మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, సర్పంచ్ యల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

పెద్దతిప్పసముద్రం : జగనన్న ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సచివాలయం, వలంటీర్ వ్యవస్థతో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు విరాజిల్లుతున్నాయని జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ, ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న తెలిపారు. మండలంలోని కందుకూరులో గురువారం సర్పంచ్ రహ్మతుల్లా, ఎంపీటీసీ కేశవ్, ప్రత్యేక ఆహ్వానితుడు సుబ్బరాం, ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డిల పర్యవేక్షణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ–వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధిపై ప్రజలే బేరీజు వేసుకోవాలని నాయకులు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి



పెద్దమండ్యం : డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జగనన్న మళ్లీ రావాలి

తంబళ్లపల్లె : రాష్ట్ర భవిష్యత్తు, బడుగు, బలహీన వర్గాల కోసం మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. గురువారం కొటాలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రతి గ్రామానికి రోడ్లు, తాగునీరు అందించారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సహదేవరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రామక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

కలికిరిలో..

కలికిరి : మండలంలోని గుట్టపాళెంలో గురువారం సర్పంచ్ వెంకటరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకలు అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలు కూడా మన పథకాలను అవలంబించేలా మార్గదర్శకునిగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, శ్రావణ్, లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

పెద్దమండ్యం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తున్నామని ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్ అన్నారు. మండలంలోని శిద్దవరం గ్రామ సచివాలయం వద్ద గురువారం వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఈఓపీఆర్డీ జనార్దన్, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు శిద్దవరం విశ్వనాథరెడ్డి, గ్రామ సర్పంచ్ విజయకుమారి, ఎంపీటీసీ సభ్యుడు రుక్మాంగదరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చాంద్‌బాషా, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, కేశవ పాల్గొన్నారు.



రామసముద్రం: సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



గుర్రంకొండ : రామాపురం సచివాలయంలో జగనన్న కిట్లను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ



కందుకూరులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ దృశ్యం



కలికిరి : గుట్టపాళెంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమం అందాలంటే జగన్ రావాలి

వాల్మీకిపురం : అన్నివర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రావాలని మండల పార్టీ అధ్యక్షుడు నీళ్లభాస్కర్ అన్నారు. గురువారం టి.సాకిరేవుపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాయుడు, ఆనంద్ పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

మదనపల్లె : పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం మండలంలోని పోతబోలు, సీటీఎం–2 సచివాలయాల పరిధిలో ఆరోగ్యవరం కొత్తపేట, సీటీఎం క్రాస్ రోడ్స్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల సర్పంచులు పోతబోలు ఈశ్వరయ్య, బండపల్లి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం లభించింది. వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల, సచివాలయ అధికారులు, వలంటీర్లతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ఆయా కుటుంబాలకు కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. జగనన్న పాలన, ప్రభుత్వ పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాల్సిందిగా కోరారు. ప్రజలు ప్రస్తావించిన చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, వెలుగుచంద్ర, మండల కోఆప్షన్ మెంబర్ న్యాషీ, ఆర్బీకే చైర్మన్ బండపల్లి వెంకటరమణ, అక్కులప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు రత్నమయ్య, మురళీ, ఖాదర్, ఆదినారాయణ, ఈశ్వర్, జాకీర్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

అర్హులందరికీ వైఎస్సార్ ఇళ్లు మంజూరు చేస్తాం

గుర్రంకొండ : అర్హులైన లబ్ధిదారులందరికి వైఎస్సార్ ఇళ్లు, ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తామని జెడ్పీటీసీ సభ్రీన్ ముక్తియార్, తహసీల్దార్ ఖాజాబీలు అన్నారు. గురువారం మండలంలోని చెర్లోపల్లె సచివాలయంలో లక్కీడిప్ ద్వారా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను కేటాయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దద్దాలవారిపల్లె –కోనక్రాస్ మధ్యలో కొత్తగా జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేశామన్నారు. అందులో పంచాయతీ పరిధిలో అర్హులైన 68 మందికి కొత్తగా లక్కీడిప్ ద్వారా ఇళ్ల పట్టాలు, నంబర్లు కేటాయించామన్నారు. త్వరలో వీరందరికి వైఎస్సార్ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. సకాలంలో లబ్ధిదారులు ఇళ్లనిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరెడ్డెమ్మకొండ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, డైరెక్టర్లు బీవీ రెడ్డి, రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి నందిని, వీఆర్వోలు వెంకట్రమణ, ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



గుర్రంకొండ : లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, తహసీల్దార్

అభ్యసనాభివృద్ధిపై ఉపాధ్యాయులకు శిక్షణ

పీలేరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభ్యసనాభివృద్ధిపై సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. గురువారం శిక్షణా కార్యక్రమంలో ఎంఈఓలు లోకేశ్వర్‌రెడ్డి, రెడ్డిబాషా మాట్లాడుతూ కనీస అభ్యసనా స్థాయిని విద్యార్థుల్లో అభివృద్ధి చేయడం, బోధన పీరియడ్స్ తోపాటు సాధన పీరియడ్స్‌ను కేటాయించడం, భాషా నైపుణ్యాలు పెంపొందించడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లు రాజన్న, వాణిశ్రీ, ప్యారూఖాన్, కృష్ణయ్య, రెడ్డి ఆంజనేయులు, కృష్ణవేణి, సుధాకర్, శివశంకరయ్య, వెంకటశివయ్య, నారాయణ, ముని వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ఎద్దతిప్పసముద్రం : స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం క్లస్టర్ హైస్కూళ్లలో పనిచేసే సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎంఈఓ నారాయణ, ఎంఈఓ–2 గౌస్‌పీర్‌లు మాట్లాడుతూ అభ్యసన అభివృద్ధిపై ఈ శిక్షణ జరుగుతోందన్నారు. నాలుగు హైస్కూళ్ల హెచ్‌ఎంల పర్యవేక్షణలో జరిగిన ఈ శిక్షణపై రిసోర్స్ పర్సన్లు పెన్నయ్య, మోహన్ రెడ్డి, రమణా నాయక్‌లు అవగాహన కల్పించారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు లిప్ ప్రోగ్రామ్

వాల్మీకిపురం : 6, 7, 8 తరగతుల విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంపొందించేందుకు లిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని ఎంఈఓ వెంకటరత్నం అన్నారు. గురువారం గుర్రంకొండ, నిమ్మనపల్లి, వాల్మీకిపురం మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సావిత్రి, శ్రీదేవి, రిసోర్స్ నాగేశ్వర, అరవింద్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు, హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వంటపాత్రలను సద్వినియోగం చేసుకోవాలి

కలకడ : ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన వంటపాత్రలను ప్రభుత్వ పాఠశాలల్లోని వంటమనుషులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మునీంద్రనాయక్, కోన క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు చెంగల్‌రాయులు అన్నారు. గురువారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలతో పాటు, ఆదర్శపాఠశాలకు నూతన వంటపాత్రలను అందజేశారు. వంట మనుషులు విధిగా ప్రతి రోజు శుభ్రం చేసి క్రిములు, బల్లులు వంటలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి పాత్రకు మూతలు కూడా ప్రభుత్వం అందజేసిందన్నారు. ఉపాధ్యాయులు, వంట మనుషులు పాల్గొన్నారు.



వంటపాత్రలతో పాఠశాల సిబ్బంది

భక్తిశ్రద్ధలతో ఏకాదశి నోములు

వాల్మీకిపురం : స్థానిక కోనేటివీధిలోని శ్రీ లక్ష్మీకామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ఏకాదశిని పురస్కరించుకొని గురువారం మహిళలు సామూహిక కేదారేశ్వర నోములు నోచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమాలను ప్రారంభించి, స్వామివారికి పంచామృతాభిషేకం, బిళ్వార్చన, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన కేదారేశ్వర స్వామి వారు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ఆస్థాన మండపంలో అధిరోహింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శీనాస్వామి కేదారేశ్వర వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు.

ఘనంగా ఏకాదశి నోము వ్రతం

మదనపల్లె సిటీ : స్థానిక బెంగళూరు రోడ్డులోని శ్రీ యోగభోగేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఏకాదశి నోముల వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలోని మండపంలో స్వామిని ప్రత్యేక అలంకరణ చేశారు. నోములవత్రం చేసుకునే భక్తులు స్వామికి అత్తిరాసలు సమర్పించారు. అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ కేదారగౌరీవ్రతనోముల కథను వినిపించారు. స్థానిక సోమేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి నోముల వ్రతాన్ని నిర్వహించారు.

రామసముద్రంలో..

రామసముద్రం : రామసముద్రం మండల కేంద్రంలోని బజారువీధిలో శ్రీవాలీశ్వరస్వామి ఆలయం, దిగువపేటలోని చంద్రశేఖరస్వామి ఆలయం, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, మూగవాడిలో ఉన్న పుండరీశ్వరస్వామి ఆలయాల్లో ఏకాదశి నోముల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉమామహేశ్వరులను పుష్పాలతో అలంకరణ చేసి అభిషేకాలు , కుంకుమార్చనలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. చంద్రశేఖరస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో కొడుమూరు సీఐ శ్రీధర్‌రాజు, గిరిధర్‌రాజు పాల్గొన్నారు.



విశేష అలంకరణలో శ్రీ లక్ష్మీకామేశ్వర స్వామి



రామసముద్రం శ్రీవాలీశ్వరస్వామి ఆలయంలో వ్రతంలో భక్తులు

తుస్సావారిపల్లెలో వైద్యశిబిరం

పెద్దమండ్యం : మండలంలోని బండమీదపల్లె పంచాయతీ తుస్సావారిపల్లెలో గురువారం అధికారులు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పల్లెలో పలువురికి విరేచనాలు కావడంతో అధికారులు అప్రమత్తయ్యారు. నివాసాలకు దగ్గరగా ఉన్న పేడదిబ్బలను తొలగించాలని గ్రామస్తులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరిప్రసాద్, డాక్టర్ హరివర్మ, సీహెచ్‌ఓ క్రిష్టయ్య, గ్రామ సర్పంచ్ మొలక బయ్యారెడ్డి, మాజీ సర్పంచ్ మొలక సాంబశివారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, శేషాద్రి పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

వాల్మీకిపురం : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక కొత్తపేటవీధిలో నూతనంగా నిర్మిస్తున్న 50పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.7 కోట్లతో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనులు కూడా 90శాతం పూర్తి కావస్తున్నాయన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం, నాయకులు చింతల ఆనంద రెడ్డి, నీళ్లభాస్కర్, మదనమోహన్‌రెడ్డి, కేశవ రెడ్డి, సుధాకర్, మానవతా సంస్థ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల

కలకడలో వర్షం

కలకడ : మండలంలో గురువారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ ఏడాదిలో కురిసిన వర్షాల కంటే ఈ వర్షం అధికమని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 8 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో వాతావరణం చల్లబడటంతోపాటు, పశువులకు పచ్చని గడ్డి, తాగడానికి నీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

హార్సిలీహిల్స్‌పై భారీ వర్షం

బి.కొత్తకోట : మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై గురువారం భారీ వర్షం కురిసింది. కొండపై కురిసిన వర్షపునీళ్లు మానస సరోవరంలోకి ప్రవహించాయి. గంగోత్రి, చెక్‌డ్యామ్‌లోకి నీళ్లు చేరాయి. భారీ వర్షంతో సందర్శకులు అతిథిగృహాలకే పరిమితమయ్యారు. బి.కొత్తకోటలోనూ భారీ వర్షం కురిసింది.

ఆక్రమణదారులకు నోటీసులు

బి.కొత్తకోట : స్థానిక పీటీఎంరోడ్డులోని ఆస్పత్రి ఎదుట కాలువ, రోడ్డును ఆక్రమించి దుకాణాలు పెట్టుకున్న 11 మంది ఆక్రమణదారులకు నగర పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆస్పత్రి కాంపౌండ్ గోడ వద్ద ఆక్రమణతో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న కొందరు వాటిని అద్దెలకు ఇచ్చినట్టు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతోపాటు ఇబ్బందులు తలెత్తడంతో వాటిని తొలగించాలని నిర్ణయించారు. ఈ నోటీసులు అందుకున్న దుకాణదారులు కమిషనర్ పీఆర్ మనోహర్‌ను కలిసి దుకాణాలు తొలగిస్తే కలిగే ఇబ్బందులను చెప్పుకొన్నారు. ప్రత్యామ్నాయంగా దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఓటు నమోదుపై యువతకు అవగాహన

కురబలకోట : ఓటు వెలకట్టలేనిది..ప్రజా స్వామ్య సౌధం దీనిపైనే ఆధారపడి ఉంది. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తప్పని సరిగా కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని స్థానిక ఈఆర్ఓ, హెచ్ఎన్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర కోరారు. గురువారం మండలంలోని మిట్స్, విశ్వం, గోల్డన్‌వ్యాలీ కళాశాలల్లో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు హెల్ప్‌లైన్ (వీహెచ్‌ఏ) యాప్‌ను మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడు చేసుకుని ఈ సేవలను పొందవచ్చన్నారు. లేదా స్థానిక బీఎల్ఓలను సంప్రదించి ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆధార్ కార్డు, స్కూల్ సర్టిఫికెట్ లేదా చిరునామాతో కూడిన ఇతర గుర్తింపు కార్డులు ఉన్నా ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. తహసీల్దార్ ఎం.భీమేశ్వరరావు పాల్గొన్నారు.